05ATP10_05ATP10.qxd 10-10-2024 PM 11:15 Page 1



## శ్రీవారికి పట్టువస్త్రాలను సమర్పించిన జె.సి దంపతులు



స్వామివారి పట్టువస్త్రాలను తీసుకెళుతున్న జె.సి దంపతులు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామికి గురువారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆయన సతీమణి జె.సి ఉమామహేశ్వరిలు ఆలయానికి చేరుకుని శ్రీచింతల వేంకటరమణస్వామికి పట్టువస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆలయ అర్చకులు, సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారిని పట్టువస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందచేసి ఆశీర్వదించారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు తాడిపత్రి విద్యార్థులు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



ప్రతిభ చూపిన విద్యార్థులు

అనంతపురంలో ఈ నెల 8,9 తేదీల్లో రోలర్ స్కేటింగ్ జిల్లా సెలక్షన్స్ జరిగాయి. ఇందులో తాడిపత్రికి చెందిన టాలెంట్ స్కేటింగ్ అకాడమీ చిన్నారులు ప్రతిభ కనబరిచారు. 5 టు 7 విభాగంలో జి.తన్వీశ్రీరెడ్డి కాంస్య పతకం, 11 టు 14 విభాగంలో పి.హైందవి 1 రజితం, 2 కాంస్యం, వై.భార్గవ్ 1 బంగారు, 1 కాంస్యం, 14 టు 17 విభాగంలో జి.రామ్‌చరణ్ 1 రజితం, 2 కాంస్య పతకాలు సాధించారు. కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ మధు తెలిపారు.

## 30వవార్డులో పారిశుద్ధ్య పనులు



పనులను పరిశీలిస్తున్న కౌన్సిరల్ మల్లికార్జున

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని 30వవార్డు భగత్‌సింగ్‌నగర్‌లో వార్డు కౌన్సిలర్ మల్లికార్జున ఆధ్వర్యంలో గురువారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇందులో భాగంగా వార్డులోని ఓపెన్ డ్రైనేజిలో వున్న ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ఎవరైనా ప్లాస్టిక్ ఉపయోగిస్తే జరిమానా విధిస్తామన్నారు. దయచేసి ప్లాస్టిక్ నిషేదిద్దాం - స్వచ్ఛ తాడిపత్రిగా తీర్చిదిద్దుదామని ఆయన ప్రజలను కోరారు.

## శ్రీదుర్గాదేవిగా గాయత్రిమాత



**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని సంజీవనగర్ జీరోరోడ్డులో వెలసిన శ్రీవేదమాతగాయత్రిదేవి అమ్మవారు గురువారం దుర్గాష్టమిని పురస్కరించుకుని శ్రీదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీదుర్గాదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## మహిషాసురమర్ధినిగా పరమేశ్వరి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు గురువారం దుర్గాష్టమి సందర్భంగా మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు అమ్మవారికి కుంకుమార్చనలు, మహామంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని మహిషాసురమర్ధినిగా అలంకరించారు. భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో వాసవిమాత

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారిశాలలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని మహిషాసురమర్ధిని అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తలుపుల సురేంద్రనాథ్, ఉపాధ్యక్షులు వంకదార చిన్నమద్దులేటి, కార్యదర్శి జయవరం అశ్వర్థరంగయ్య, సంయుక్త కార్యదర్శి భూమా సుబ్రమణ్యం, కోశాధికారి కుప్పం రత్నమయ్య, భక్తులు పాల్గొన్నారు.

## రతన్‌టాటాకు నివాళులు అర్పించిన జె.సి



రతన్‌టాటా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

దేశంలో అతి పెద్ద ధనవంతుడు, పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి పట్ల మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో రతన్‌టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ నిజమైన దేశ భక్తునిగా రతన్‌టాటాను అభివర్ణించారు. తమ వద్ద పనిచేసే కార్మికులను కుటుంబసభ్యులుగా ఆదరించిన ఆయన మనసు చాలా గొప్పదని ప్రశంసించారు. ఆయనకు వచ్చే ఆదాయంలో 60 శాతం పేదల సంక్షేమం కోసం ఖర్చు చేసిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. కరోనా సమయంలో దేశ ప్రజలను ఆదుకోవడానికి 2500 కోట్లను ప్రభుత్వానికి విరాళం అందచేసిన ఆయన గొప్పదనం వర్ణించలేమన్నారు. ఇలాంటి మహనీయుడు మనకు దూరం కావడం దురదృష్టకరమన్నారు. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ అబ్దుల్‌రహీం, టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**యాడికి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



మానసిక రోగులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని ప్రభుత్వ వైద్య శాల ఆవరణలో గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విశ్వనాథ్‌రెడ్డి జిల్లా మానసిక వైద్యనిపుణులు వైద్య సిబ్బందికి, మానసిక సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఒత్తిడిని జయించడం అనే నినాదంతో మానసిక ఆరోగ్య కారణాలు నిర్వహిస్తున్నట్లు, ప్రపంచవ్యాప్తంగా 60 శాతం జనాభాలో వృత్తిపరంగా జీవనం సాగిస్తున్నారని వీరిలో 37 శాతం మంది ఏదో ఒక దశలో వృత్తిపరమైన ఒత్తిడికి గురవుతున్నారన్నారు. మానసిక ఒత్తిడిని ఎలా జయించాలనే పద్ధతులను తెలుపుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆరోగ్య సిబ్బందికి వివరించారు. వైద్యశాల పరిధిలోని మానసిక రోగులకు కౌన్సిలింగ్, చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీరామ్‌కుమార్, డాక్టర్ పరమేశ్వర్లు, సిహెచ్ఒ జుబెద, పిహెచ్ఎన్ వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ ప్రసాద్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సిఎం వైఎస్ జగన్‌ను కలిసిన బొంబాయి రమేష్‌నాయుడు



మాజీ సిఎం జగన్‌ను కలిసిన బొంబాయి రమేష్‌నాయుడు

**యాడికి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

యాడికి మండల వైకాపా కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు గురువారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాడికి మండల రాజకీయ విషయాల గురించి ఆరా తీసినట్లు సమాచారం. మాజీ సిఎం వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో బొంబాయి రమేష్‌నాయుడుతో పాటు కుమారులు కృష్ణకళ్యాణ్‌బాబు, ఉపేంద్రనాయుడు వున్నారు.

## 14 నుండి పల్లె పండుగ కార్యక్రమం



ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి

**యల్లనూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

ఈ నెల 14 నుండి 21వతేదీ వరకు మండలంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా 14న వేములపల్లి, 85 నిట్టూరు, పెద్దమల్లేపల్లి, 15న తిరుమలాపురం, చిలమకూరు. కోడుమూర్తి, అచ్యుతాపురం, 16న నేర్జాంపల్లి, దంతలపల్లి, కొత్తపల్లి, శింగవరం, 17న బొప్పేపల్లి, వాసాపురం, కూచువారిపల్లి, బుక్కాపురం, 18న చింతకాయమంద, కొడవండ్లపల్లి, గొడ్డుమర్రి, 19న దుగ్గుపల్లి, కల్లూరు, వెంకటాంపల్లి, లింగారెడ్డిపల్లి, మల్లాగుండ్ల, 20న పాతపల్లి, జంగంపల్లి, వెన్నపూసపల్లి, 21న యల్లనూరు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ హామీ పథకం నిధులతో మంజూరైన కన్వర్జెన్స్ డిపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభోత్సవం జరుగుతాయని ఆయన తెలిపారు.

## మానసిక ఒత్తిడిని నియంత్రణకు యోగా, ధ్యానం దోహదపడతాయి

**బళ్లారి, అక్టోబర్10, ప్రభాతవార్త**

పనుల ఒత్తిడితో సతమతమయ్యే ప్రతిఒక్కరూ తాము పనిచేసే చోటే మానసిక ఆరోగ్యం పొందేందుకు యోగా, ధ్యానం, ప్రాణాయామం లాంటివి చేసుకోవడం తప్పనిసరి అని జిల్లా లీగల్ సెల్ అథారిటీ సభ్యుడు, జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమనె తెలిపారు. విజయనగర శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయంలో గురువారం జరిగిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినాచరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇటీవలి రోజుల్లో దైనందిన కార్యకలాపాల్లో వ్యాపారులు, ఉద్యోగులతోపాటు పిల్లల్లో మానసిక ఒత్తిడి పెరుగుతున్నది, అందరూ వీటిని నియంత్రించేందుకు చర్చించాలని చెప్పారు. పాఠశాలలు మొదలుకొని కార్యాలయాలు, వ్యాపార కేంద్రాలు, పరిశ్రమల వద్ద ప్రత్యేకంగా గదులు నిర్మించి, వాటిల్లో పనిచేసే వ్యక్తులకు యోగా, ధ్యానం, ప్రాణాయామం చేసుకునేందుకు కల్పించే ఆవశ్యకత ఉన్నదన్నారు. ఈ సమావేశంలో జిల్లా సైకియాట్రిస్ట్ వైద్యనిపుణులు డాక్టర్ రోహన్ వనగుంది మాట్లాడారు. జిల్లా మానసిక, ఆరోగ్య కార్యక్రమాధికారి డాక్టర్ వీరేంద్రకుమార్ మాట్లాడుతూ 25 నుంచి 30 శాతం వరకు దేశంలో ప్రజలు మానసిక వ్యాధులకు గురవుతున్నారని, వాటికి ముందు యోగా, ధ్యానం, ప్రాణాయామం ఒక్కటేనని చెప్పారు. మానసిక వ్యాధికి గురైన వారు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, వీటిని నియంత్రించేందుకు హెల్ప్ లైన్ నం. 14416ను ప్రారంభించినట్లు చెప్పారు. 24 గంటలపాటు పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్లా రమేష్‌బాబు తదితరులు ప్రసంగించారు.

## మంత్రులను కలసిన టిడిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



మంత్రి ఎన్ఎండి ఫరూక్‌తో టిడిపి నాయకులు

రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్, బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ, మున్సిపల్ శాఖా మంత్రి నారాయణను గురువారం అమరావతి లోని సచివాలయంలో మండలానికి చెందిన రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, రైతు సంఘం పార్లమెంట మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో బలోపేతానికి అహర్నిషలు కష్టపడ్డామని తమకు తగిన గుర్తింపు ఇవ్వాలని వారిని కోరారు. ఎన్నికల ముందు పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లోనూ చరుగా పాల్గొని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ఆదేశాలను తూచ పాటించామన్నారు. బీసి, మైనార్టీలను తెలుగుదేశం పార్టీ విస్మరించదని అధినతే తప్పకుండా తగిన ప్రాధాన్యత ఇస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొనట్ల వారు తెలియచేశారు. వీరితో పాటు తెలుగు యువత గండికోట ఇర్షాద్, కుమ్మర రెడ్డెప్ప తదితరులు ఉన్నారు.

## ఏపియం రవీంద్రను కలసిన టిడిపి నాయకులు



ఏపియం రవీంద్రను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

మండల ఏపియం రవీంద్రను కొండకమర్ల పంచాయితీకి చెందిన పలువురు టిడిపి నాయకులు మార్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియచేశారు. మాజీ కన్వీనర్ రాజారెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఇడగొట్టు ఆంజనేయులు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాద్రి, మాజీ ఎంపీటిసి కీరేనాయక్, బాలక్రిష్ణారెడ్డిలు ఏపియం రవీంద్రను పూలమాలలు, దుశ్సాలువలతో ఘనంగా సత్కరించి సత్యసాయి బాబా ఫోటోను బహుకరించారు. రవీంద్ర ఏసి, ఏపియంగా ఇక్కడ సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించి మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి సహకరించి చోదోడువాదోడుగా నిలవడంతో మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సాదిక్‌వలి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బడిశం సురేష్, టిడిపి నాయకులు చలపతి, డీలర్ గంగులప్ప, మదుసూధన్‌రెడ్డి, ఎఫ్ఏలు పీట్ల మనోహర్, గంగాద్రి, శంకర్‌నాయక్, కార్యకర్తలు రామచంద్ర, ఆంజనేయులు, గోవిందనాయక్, ఎస్ గంగాద్రిలు పాల్గొన్నారు.

## జోరుగా బిజేపి సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో బిజేపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో జోరుగా సభ్యత్వ నమోదు చేపట్టారు. మండల బిజేపి ఇన్‌చార్జ్, బిజేపి ఎస్టీ మెర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ పర్యవేక్షణలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు మాట్లాడుతూ.... దేశంలోనే కాకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల నుంచి బిజేపికి ఆదరణ లభిస్తోందన్నారు. దీనికి ప్రధాన కారణం ప్రధాని నరేంద్ర మోది చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే కారణం అన్నారు. అంతే కాకుండా ప్రధాని నరేంద్ర మోది అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుతోట హరిక్రిష్ణ, అశ్వర్థప్ప, బిజేవైఎమ్ జిల్లా కార్యదర్శి నరేష్ బాబు, మండల ఉపాధ్యక్షులు నాగప్ప, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జనార్ధన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన సీసీలకు సన్మానం



సీసిలను సన్మానిస్తున్న ఆనిమేటర్లు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

డిఆర్‌డిఏ వెలుగు సీసీలుగా మండలంలో పనిచేస్తున్న శ్రీనివాసులు, హేమభూషణ్‌లను పలువురు టిడిపి నాయకులు, ఆనిమేటర్లు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. గురువారం మండలంలోని గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏపియంగా బాధ్యతలు చేపట్టిన రవీంద్ర, సీసి సోమశేఖర్‌రెడ్డిలతో పాటు శ్రీనివాసులు, హేమభూషణ్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి వారు చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆనిమేటర్లు రమాదేవి, మంజులమ్మ, రామచంద్ర, సుధాకర, మూర్తీ, దీపిక, ఉషా, శ్రావణి, హేమవతి, టిడిపి నాయకులు బోయపల్లి శివారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు క్రిష్ణమూర్తి, రాజగోపాల్, డీలర్ శివనారాయణ, స్కూల్ కమిటీ ఛైర్మెన్ మావిటి రాజేష్, పలక గంగన్న, మునిస్వామి, పూజారి సుధాకర్ పాల్గొన్నారు.



అర్బన్ బ్యాంకు ఆవరణంలోలో నవదుర్గలతో దుర్గాదేవి రూపంలో అమ్మవారు

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ధనియాల చెరువు, బందారు చెట్లపల్లి గ్రామాలలో వ్యవసాయ అనుబంధ శృఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని గురువారం వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఏ విధంగా పొందాలో వివరించారు. అలాగే వివిధ పంట సాగులో రైతులు పాటించవలసిన ముఖ్య యాజమన్యా పద్ధతులు లోతు దక్కిలు, నేలల ఆరోగ్యం, సకాలంలో మట్టి పరీక్షలు, మల్చిలింగ్, పొలాలకు చెరువు మట్టి తోలుకోవడం, పొలాలకు గట్లు, బోర్వెల్ రీచర్జ్ బిట్స్, కనీసం ఎకరా పొలంలో రెండు సెంట్లు ఫారం పాండ్లు నిర్మించుకోవడం, కలుపు యాజ మాన్యం, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ ఎరువుల వాడకం, వ్యవసాయ యాంత్రీకరణ, చీడపీడల నివారణ, జింక్ సల్ఫేట్, జిప్సంలో ఆవశ్యకత తది తర అంశాలపై ఆయా గ్రామాల్లోని గ్రామ సభ నిర్వహించారు. అలాగే గ్రామంలో సాగు చేసిన ఓబులరెడ్డి, ఉలవ సాగు చేసిన విజయమ్మ పంట పొలాలను సందర్శించి ఆయా పంటల్లో పాటించవలసిన యాజమాన్య పద్ధ తులపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు అనుబంధ శాఖలైన పశుసంవర్ధక శాఖ డాక్టర్ బాలనాయక్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బొజ్జప్ప తదితరులు అమలు చేస్తున్న పథకాలు పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నరసింహారెడ్డి, ధనలక్ష్మి, యుగం ధర్, సున్న బాషాతోపాటు సంబంధిత ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ తపాలా దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న తపాలా శాఖ అధికారులు...


**తనకల్లు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

తనకల్లు మండలంలో పనిచేస్తున్న వివిధ గ్రామాల పోస్మాస్టర్లు మరియు అసిస్టెంట్ పోస్ట్మాస్టర్లు కదిరి సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ శ్రీ గోవర్ధన్ నాయక్ ఆధ్వర్యంలో మన తపాలా శాఖలో గ్రామీణ తపాలా జీవిత భీమా, చిన్న మొత్తాల పొదుపు, ఆడపిల్లల కోసం సుకన్య సంవృద్ధి యోజన పథకం, జిపిజి పాలసీ, 549రూపాలయకే రూ.1,00,000బీమా పథకం, వివిధ పథకాల గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో తనకల్లు పోస్ట్‌మాస్టర్ పిఎం.జ్యోతిష్‌కుమార్, అనిత, నవీన్‌కుమార్, మండలంలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు అందరూ కలిపి ఈ కార్యక్రమంను విజయవంతం చేయడం జరిగింది.

## మున్సిపల్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాలి

**- కౌన్సిలర్లు డిమాండ్**

**కదిరి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



చైర్మన్‌కు కౌన్సిలర్లు రాసిన లేఖ

కదిరి మున్సిపల్ ఛైర్మన్ పరికి నజిమున్నీసా సాధిక్ తమ పదవికి రాజీనామా చేయాలని వైసీపీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. గురువారం ఇందుకు సంబంధించి కౌన్సిలర్లు ఛైర్మన్‌కు రాసుకున్న లేఖను మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా లేఖలో తెలిపిన వివరాల మేరకు గత నాలుగు సంవత్సరాలుగా కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా పరికి నజిమున్నీసా సాధిక్ పదవిలో కొనసాగుతున్నారని, ఏనాడూ పట్టణ అభివృద్ధికి కానీ, వార్డు అభివృద్ధికి కానీ కృషి చేయలేదన్నారు. నాలుగు నెలల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకు కృషి చేయకపోగా ఎక్కువ భాగం ఓటమి కోసం పాటు పడ్డారని, ఆరోపిస్తూ వెంటనే ఛైర్‌పర్సన్‌పదవికి రాజీనామా చేయాలని వైసీపీ కౌన్సిలర్లు 16 మంది సంతకాలు చేశారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావస్తోందని, కౌన్సిలర్లపై, వైసీపీ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెడుతున్నా ఛైర్‌పర్సన్ ఏ ఒక్కరిని పరామర్శించి పలకరించిన పాపాన లేదన్నారు. నాలుగు నెలల కాలంలో ప్రతినెలా నిర్వహించే మున్సిపల్ సమావేశం కూడా నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పార్టీ అభివృద్ధికి, పట్టణ అభివృద్ధి చేయలేనప్పుడు పదవిలో ఉండటం కంటే లేకుండా ఉండటమే మంచి దన్నారు. ఇప్పటికే ఆరు మంది కౌన్సిలర్లు పార్టీని వీడి టిడిపిలోకి చేరారని, కనీసం పార్టీని వీడుతున్న కౌన్సిలర్లకు బుజ్జగించే ప్రయత్నం కూడా ఛైర్‌పర్సన్‌చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ ఛైర్‌పర్సన్ తన పదవికి న్యాయం చేయలేనప్పుడు రాజీనామా చేయాలని, వైస్ ఛైర్మన్ గంగాదేవి, గిరిజమ్మ, కౌన్సిలర్లు గులాబ్‌జాన్, కృపాకర్‌రెడ్డి, శాన్‌వాజ్, సల్మా, మహ్మద్ హుస్సేన్, కిన్నెర కళ్యాణ్, ఇస్మాయిల్, కెవి.రజితమ్మలు ఓ ప్రకటనలో తెలిపారు.

## పాము కాటుతో యువకుడు మృతి

**నల్లచెరువు, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



విశ్వనాథ్‌రెడ్డి ఫైల్‌ఫోటో

నల్లచెరువు మండల పరిధిలోని జోగన్న పేట పంచాయితీలోని బొమ్మిరెడ్డిపల్లిలో పాము కాటుతో యువకుడు మృతి చెందారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు రాట్నాలపల్లిలో నివాసం ఉంటే విశ్వనాథ్‌రెడ్డి (35) బొమ్మిరెడ్డిపల్లిలో వ్యవసాయ పనులు చేస్తూ ఉండగా పాము కాటుకు గురి అయ్యా రని గ్రామస్థులు సహకారంతో వవైద్యం నిమిత్తం కదిరి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య కలదు, అందరిని అప్యాంగా పలకరించే విశ్వనాథ్‌రెడ్డి ఆకస్మిక మృతితో జోగన్న పేట పంచాయితీలలో విషాదఛాయలు అలుము కున్నాయి. వారి కుటుంబ సభ్యులు రోదన పలువురిని చలింప చేసింది.

